## నేనూ ప్రభుత్వ పాఠశాల విద్యార్థినే

- విద్యార్థి దశలోనే ఉన్నత లక్ష్యం పెట్టుకోవాలి
- విద్యార్థులకు సన్మానంలో డీజీపీ జితేందర్

హైదరాబాద్, ఆగస్టు 17(నమస్తే తెలంగాణ) : విద్యార్థి దశలోనే ఉన్నత లక్ష్యం ఏర్పాటుచేసుకొని.. ఆ దిశగా ముందుకుసాగాలని డీజీపీ జితేందర్ సూచించారు. తానూ ప్రభుత్వ పాఠశాలలోనే చదివి డీజీపీ స్థాయికి ఎదిగినట్టు తెలిపారు. గురుకులాల్లో ప్రవేశం పొందిన 68మంది నిరుపేద విద్యార్థులు, వారి తల్లిదండ్రులను శనివారం హైదరాబాద్‌లోని తన కార్యాలయంలో అక్షయ విద్య ఫౌండేషన్ ఆధ్వర్యంలో డీజీపీ జితేందర్ సత్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ప్రాథమిక నుంచి ఉన్నత విద్య వరకు విద్యార్థి దశ ఎంతో అమూల్యమైందని, ఈ సమయంలో చెడుఅలవాట్లకు దూరంగా ఉంటూ లక్ష్యం దిశగా ముందుకు సాగాలని సూచించారు. కార్యక్రమంలో అక్షయ విద్య స్థాపకుడు వరప్రసాద్, సలహాదారు, ఐజీ ఎం రమేశ్, ఇండియా సీఐఎస్ఆర్ హెడ్ మిచెల్లే డొమినికా, ఫౌండేషన్ స్థాపక ట్రస్టీ జనార్దన్, అకడమిక్ అడ్వైజర్ అరుంధతి, హైకోర్టు న్యాయవాది శ్రీనివాస్‌చౌహాన్ పాల్గొన్నారు.

## మెడికల్ కౌన్సెలింగ్ రిజర్వేషన్లను సరిదిద్దాలి

మంత్రి రాజనర్సింహకు బీసీ నేతల వినతి

హైదరాబాద్, ఆగస్టు17 (నమస్తే తెలంగాణ): ఎంబీబీఎస్ కౌన్సెలింగ్‌కు అనుసరిస్తున్న రిజర్వేషన్లు పూర్తిగా అసంబద్ధంగా ఉన్నాయని, ప్రభుత్వం వెంటనే సరిదిద్దాలని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు ఆర్ కృష్ణయ్య డిమాండ్ చేశారు. పలువురు బీసీ సంఘాల నేతలతో కలిసి రాష్ట్ర వైద్యారోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహను శనివారం ప్రత్యేకంగా కలిసి వినతిపత్రం అందజేశారు. రిజర్వేషన్ల అమలులో జరుగుతున్న అక్రమాలపై చర్చించారు. కౌన్సెలింగ్‌లో బీసీ, ఎస్సీ, ఎస్టీ రిజర్వేషన్లు అమలు విధానం లోపభూయిష్టంగా ఉందని, ఏటా 300 మంది సీట్లు కోల్పోతున్నారని వివరించారు. కృష్ణ, రామకృష్ణ, రాజేందర్, అనంతయ్య, సతీశ్, శంకర్, నిఖిల్, బలరామ్ పాల్గొన్నారు.

సంగారెడ్డిలో ఆర్డీవో కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహిస్తున్న రైతులు, రైతు సంఘాల నాయకులు

### ట్రిపుల్ ఆర్‌కు మా భూములియ్యం

# అలైన్‌మెంట్ మార్చాల్సిందే..

తేల్చి చెప్పిన గిర్మాపూర్, పెద్దాపూర్ రైతులు

సంగారెడ్డిలోని ఆర్డీవో కార్యాలయం ఎదుట ధర్నా

సంగారెడ్డి, ఆగస్టు17 : ట్రిపుల్ ఆర్‌కు భూములు ఇచ్చే ప్రసక్తే లేదని రైతులు తేల్చి చెప్పారు. శనివారం సంగారెడ్డిలోని ఆర్డీవో కార్యాలయంలో ఆర్డీవో ఏర్పాటు చేసిన సమావేశాన్ని కొండాపూర్ మండలం గిర్మాపూర్, సదాశివపేట మండలం పెద్దాపూర్ రైతులు బహిష్కరించి ధర్నా నిర్వహించారు. అంతకు ముందే ఆయా గ్రామాల్లో ట్రిపుల్ ఆర్‌కు భూములు ఇచ్చేది లేదంటూ గ్రామస్థులంతా ఏకగ్రీవ తీర్మానాలు చేశారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ.. ఇప్పటికే ఆయా గ్రామాల మీదుగా జాతీయ రహదారి, పెద్దాపూర్ ఫిల్టర్‌బెడ్, మంజీర పైపులైన్, చెరువులు, కాల్వల నిర్మాణానికి భూములు తీసుకుని తమను కూలీలుగా మార్చారని మండిపడ్డారు. ఇప్పటికే నాందేడ్-అకోలా జాతీయ రహదారి శివ్వంపేట నుంచి కంది ఐఐటీ వరకు వెళ్తున్నదని చెప్పారు. ఈ రోడ్డును చింతల్‌పల్లికి జతచేయడంతో చింతల్‌పల్లి, తాళ్లపల్లి, కల్పగూర్, కులబ్‌గూర్, ఇరిగిపల్లి, గిర్మాపూర్, పెద్దాపూర్‌లో భూసేకరణ మిగిలిపోతుందన్నారు. ప్రభుత్వానికి బడ్జెట్ మిగులుతుందని, ఈ విషయాన్ని గుర్తించి గిర్మాపూర్-పెద్దాపూర్ నుంచి అలైన్‌మెంట్ మార్చాలని వారు కోరారు. వీరికి రైతు సంఘాల నాయకులు జయరాజు, పృథ్వీరాజ్, టీజేఎస్ తుల్జారెడ్డి మద్దతిచ్చారు.

కోల్‌కతాలో జూనియర్ వైద్యురాలి హత్యాచార ఘటనకు నిరసనగా గాంధీ దవాఖానలో నిరసన తెలుపుతున్న వైద్యులు

# కదం తొక్కిన వైద్యులు

- కోల్‌కతాలో వైద్యురాలి హత్యాచార ఘటనపై పెల్లుబికిన నిరసనలు
- రాష్ట్రవ్యాప్తంగా వైద్యసేవలు బంద్
- పాల్గొన్న ప్రజాప్రతినిధులు

హైదరాబాద్, ఆగస్టు17 (నమస్తే తెలంగాణ) : కోల్‌కతాలో జూనియర్ వైద్యురాలి అత్యాచారం, హత్య ఘటనకు నిరసనగా రాష్ట్రవ్యాప్తంగా వైద్యులు కదం తొక్కారు. ఇండియన్ మెడికల్ అసోసియేషన్(ఐఎంఏ) పిలుపు మేరకు ఎక్కడికక్కడ నిరసన కార్యక్రమాలు చేపట్టారు. ప్రభుత్వ, ప్రైవేట్ దవాఖానల్లో శనివారం ఓపీ సేవలు బంద్ చేశారు. వైద్య విద్యార్థులు, హౌస్‌సర్జన్లు భారీ ర్యాలీలు తీశారు. హైదరాబాద్ ధర్నాచౌక్‌లో ఐఎంఏ ఆధ్వర్యంలో భారీ ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యులు మాట్లాడుతూ.. ఘటనకు బాధ్యులైన నిందితులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. కోల్‌కతాలోని ఆర్‌జీకర్ మెడికల్ కాలేజీలో డ్యూటీ డాక్టర్‌పై సామూహిక అత్యాచారం, హత్య ఘటన దేశవ్యాప్తంగా సంచలనం రేపింది. ఈ ఘటనపై దేశవ్యాప్తంగా నిరసనలు పెల్లుబుకుతున్నాయి. పార్టీలకతీతంగా ప్రతిఒక్కరూ ఈ ఘటనను ఖండిస్తున్నారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వం, న్యాయవ్యవస్థ కఠినంగా వ్యవహరించి నిందితులను శిక్షించాలని డిమాండ్ చేస్తున్నారు. వైద్యుల ధర్నాలకు వివిధ పార్టీల నేతలు, ప్రజాప్రతినిధులు సంఘీభావం ప్రకటించారు. నిందితులను కఠినంగా శిక్షించాలని పీడీఎస్‌ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు ఆవుల నాగరాజు, కార్యదర్శి కుమార్ శనివారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. ఈ ఘటనపై నిర్లక్ష్యం వహిస్తూ హంతకులను కాపాడే ప్రయత్నం చేస్తున్న పశ్చిమబెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ రాజీనామా చేయాలని పేర్కొన్నారు.

## గ్రామస్థాయిలో రెవెన్యూ అధికారి ఉండాలి

రైతు సంఘం రౌండ్‌టేబుల్ సమావేశంలో వక్తలు

హైదరాబాద్, ఆగస్టు 17 (నమస్తే తెలంగాణ): భూసంబంధిత వివరాల సేకరణకు, ఉన్నతాధికారులకు సమాచారం చేరవేయడానికి గ్రామస్థాయిలో రెవెన్యూ అధికారిని నియమించాలని పలువురు వక్తలు కోరారు. గ్రామాలవారీగా రికార్డులు తయారు చేసి, డిజిటలైజ్‌తోపాటు మ్యానువల్ కూడా రూపొందించాలని సూచించారు. పహాణీ, కాస్తు కాలం కొనసాగించాలని కోరారు. తెలంగాణ హక్కుల రికార్డు బిల్లు-2024పై తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం ఆధ్వర్యంలో హైదరాబాద్ హిమాయత్‌నగర్‌లోని వైవీ కృష్ణారావు రైతుభవన్‌లో శనివారం నిర్వహించిన రౌండ్‌టేబుల్ సమావేశంలో పలువురు వక్తలు మాట్లాడారు. సంఘం ప్రధాన కార్యదర్శి పద్మ అధ్యక్షతన జరిగిన సమావేశంలో వ్యవసాయ రంగ నిపుణులు నరసింహారెడ్డి, హైకోర్టు న్యాయవాదులు వేణుగోపాల్, రాజిరెడ్డి, గోకుల్, రైతుకూలీ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కోటేశ్వరరావు, సామాజిక కార్యకర్త సాధిక్, రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు ప్రభులింగం, కార్యదర్శి రాజిరెడ్డి పాల్గొన్నారు.

## ప్రభుత్వ భూముల రక్షణకు జియో రిఫరెన్సింగ్

రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు చిన్నారెడ్డి

హైదరాబాద్, ఆగస్టు 17 (నమస్తే తెలంగాణ): ప్రభుత్వంలోని వివిధ శాఖలకు చెందిన భూములు, ఇతర స్థిరాస్తులను జియో రిఫరెన్సింగ్ మ్యాపింగ్ ద్వారా సంరక్షించనున్నట్టు రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు జీ చిన్నారెడ్డి వెల్లడించారు. ప్రభుత్వ భూముల జోలికి ఎవరూ రాలేని పరిస్థితిని తీసుకొచ్చేందుకే ఈ విధానాన్ని అనుసరించనున్నట్టు తెలిపారు. ఖైరతాబాద్‌లోని తెలంగాణ రిమోట్ సెన్సింగ్ అప్లికేషన్ సెంటర్ (టీజీరాక్) సంస్థ కార్యకలాపాలపై శనివారం ఆయన ఉన్నతాధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రయోగాత్మకంగా ఆర్టీసీ, హోంశాఖ భూముల కోసం జియో రిఫరెన్సింగ్ మ్యాపింగ్ విధానాన్ని అమలు చేస్తున్నట్టు చెప్పారు. టీజీ రాక్ ఏడీజీ మనోహర్, అర్థగణాంక శాఖ డైరెక్టర్ రుఫస్, నరసింహాచారి, శివప్రసాద్ పాల్గొన్నారు.

## కులగణన చేయకుంటే సర్కారుపై యుద్ధమే

- సాధనే లక్ష్యంగా ఈ నెల 22 నుంచి ఉద్యమం
- వచ్చేనెల 6న హైదరాబాద్ దిగ్బంధం: జాజుల

మీడియా సమావేశంలో మాట్లాడుతున్న బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్‌గౌడ్

రవీంద్రభారతి,ఆగస్టు17: సమగ్ర కులగణన చేపట్టిన తర్వాతే స్థానిక ఎన్నికలు నిర్వహించాలని, లేకుంటే కాంగ్రెస్ ప్రభుత్వంపై యుద్ధం ప్రకటిస్తామని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్‌గౌడ్ స్పష్టంచేశారు. కులగణన సాధనే లక్ష్యంగా రాష్ట్ర వ్యాప్తంగా వివిధ రూపాల్లో ఉద్యమానికి శ్రీకారం చుడుతామని తెలిపారు. హైదరాబాద్ బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో శనివారం బీసీ కులసంఘాల జేఏసీ చైర్మన్ కుందాల గణేశాచారి అధ్యక్షతన జరిగిన సమావేశంలో జాజుల మాట్లాడారు. ఈ నెల 22న అఖిలపక్ష పార్టీల సమావేశం, 26 జిల్లా కలెక్టరేట్ల ముట్టడి, సెప్టెంబర్ 6 లక్షలాది మంది బీసీలతో హైదరాబాద్ నగరాన్ని దిగ్బంధిస్తామని తెలిపారు. కామారెడ్డి డిక్లరేషన్‌లో ఇచ్చిన హామీని కాంగ్రెస్ విస్మరించి బీసీ కులగణన ఊసే ఎత్తడం లేదని ధ్వజమెత్తారు. ఏఐసీసీ నేత రాహుల్‌గాంధీ చెప్పిన కులగణన బూటకమని, ఆయన మాటకు ఆ పార్టీలో విలువలేదని పేర్కొన్నారు. ఉద్యమాన్ని తీవ్రతరం చేస్తామని, ప్రాణత్యాగానికి వెనుకాడబోమని జాజుల స్పష్టం చేశారు. బాల్‌రాజ్ గౌడ్, వేముల వెంకటేశ్ పాల్గొన్నారు.

## స్వచ్ఛ్ బయోకు ఎలాంటి హామీ ఇవ్వలేదు

మంత్రి శ్రీధర్ బాబు వెల్లడి

హైదరాబాద్, ఆగస్టు 17(నమస్తే తెలంగాణ): అమెరికా పర్యటనలో భాగంగా స్వచ్ఛ్ బయో సంస్థకు ప్రయోజనం కల్పించే ఎలాంటి హామీని తాము ఇవ్వలేదని పరిశ్రమలశాఖ మంత్రి శ్రీధర్‌బాబు స్పష్టం చేశారు. తాము సంతకం చేసింది జెనరిక్ ఎంవోయూ మాత్రమేనని చెప్పారు. శనివారం సచివాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో తమ విదేశీ పర్యటన వివరాలను మంత్రి వెల్లడించారు. స్వచ్ఛ్ బయో సంస్థ ఇటీవల ఏర్పడి ఉండవచ్చు కానీ అది సుగనిత్ రెన్యూవబుల్స్‌తో అధికారిక భాగస్వామ్యంలోకి ప్రవేశించిందని తెలిపారు. 9 రోజుల తమ పర్యటన విజయవంతమైందని, 25కంపెనీలతో రూ. 36వేల కోట్ల పెట్టుబడి ఒప్పందాలు జరిగాయని చెప్పారు.

## ఐపీవో పేరుతో 5 కోట్లు లూటీ

సైబర్ పోలీసులకు బాధితుడి ఫిర్యాదు ● ఇద్దరు నిందితుల అరెస్ట్

హైదరాబాద్, ఆగస్టు 17 (నమస్తే తెలంగాణ): బంగారం కంపెనీ ఐపీఓకి వచ్చిందని, పెట్టుబడులు పెడితే భారీగా లాభాలు వస్తాయని ఆశచూపి.. ఓ వ్యక్తి నుంచి రూ.5.40 కోట్లను లూటీ చేసిన ఇద్దరు అన్నదమ్ములను తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో (సీఎస్‌బీ) అధికారులు అరెస్టు చేసినట్లు శనివారం సీఎస్‌బీ డైరెక్టర్, డీజీ శిఖాగోయెల్ తెలిపారు. హైదరాబాద్‌లోని చిక్కడపల్లికి చెందిన ఓ వ్యక్తి కేరళలో రూ.8.5 కోట్లకు పైగా అప్పుతో రెండు చారిటబుల్ ట్రస్ట్‌లను నిర్వహిస్తున్నాడు. అతనికి ట్రేడింగ్‌పై అవగాహనతో 8918520578 నంబర్ నుంచి వాట్సాప్‌తో "B6/Stock Visionaries" ఇన్వెస్ట్‌మెంట్ గ్రూపులో జూన్ 8న యాడ్ చేయబడ్డాడు. అప్పటికే ఆ గ్రూప్‌లో కొందరు లాభాలు వస్తున్నాయని మెసేజ్‌లు చేస్తుండటంతో నిజమేనని నమ్మాడు. అనంతరం లిడియా శర్మ అనే మహిళ 'గోల్డ్‌మన్ సాక్స్' అనే ఇండియా కంపెనీ ఐపీవోకు సిద్ధంగా ఉందని, దాంట్లో పెట్టుబడి పెడితే లాభాలు వస్తాయిని మెసేజ్ చేసింది. స్పందించిన ఫిర్యాదుదారుడు.. ఆమెకు మెసేజ్ చేశాడు. ఆమె సూచన మేరకు ఇన్వెస్ట్‌మెంట్ ప్రారంభించి జూలై 10న రూ.30వేలతో ప్రారంభించి జూలై 25 నాటికి రూ.5,40,47,000 పెట్టాడు. వాటిని విత్‌డ్రా చేసుకునే ప్రయత్నంలో సైబర్ మోసగాళ్లు మరింత పెట్టాలని ఆదేశించడంతో.. మోసపోయానని పోలీసులకు ఫిర్యాదు చేశాడు. కేసులో కీలకంగా వ్యహరించిన రాంపిల్ల కొండల్‌రావు, చంద్రశేఖర్ ఆజాద్‌ను విజయవాడలో అదుపులోకి తీసుకున్నారు.

# నిందితులను కఠినంగా శిక్షించాలి

భైంసా: ర్యాలీ తీస్తున్న భైంసా అసోసియేషన్ సభ్యులు

బోథ్: నల్ల బ్యాడ్జిలతో నిరసన తెలుపుతున్న వైద్యులు

ఎదులాపురం, ఆగస్టు 17: దేశంలో మహిళలకు రక్షణ కరువైందని సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి అన్నమొల్ల కిరణ్ ఆరోపించారు. కోల్‌కతాలో జరిగిన వైద్య విద్యార్థిని హత్యాచారం ఘటనను నిరసిస్తూ శనివారం తెలంగాణ మెడికల్ అండ్ హెల్త్ ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో రిమ్స్ ఎదుట కార్మికులు డాక్టర్లతో కలిసి నిరసన చేపట్టారు. బాధితురాలికి న్యాయం జరిగే వరకు డాక్టర్లకు మద్దతుగా ఆందోళన కొనసాగిస్తామని ఆయన ప్రకటించారు. కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు బొజ్జ ఆశన్న, ఉపాధ్యక్షుడు ముకినేపల్లి గంగన్న, సహాయ కార్యదర్శి ఎస్ నవీన్‌కుమార్, నాయకులు పాల్గొన్నారు.

బేల, ఆగస్టు 17 : దేశవ్యాప్తంగా వైద్య సంరక్షణ చట్టాన్ని అమలు చేయాలని కోరుతూ బేలలో పీహెచ్‌సీ, ఆర్‌ఎంపీ డాక్టర్ల అసోసియేషన్ ఆధ్వర్యంలో శనివారం నిరసన చేపట్టి విధులను బహిష్కరించారు. ఓపీ సేవలను 24 గంటల పాటు బహిష్కరణ చేసి కేవలం ఎమర్జెన్సీ కేసులను మాత్రమే చూశారు. ఆర్‌ఎంపీలతో పాటు ప్రభుత్వ వైద్య సిబ్బంది నల్ల బ్యాడ్జిలు ధరించి అంబేద్కర్ కూడలి నుంచి శివాజీ కూడలి వరకు ర్యాలీలో పాల్గొని నిరసన తెలిపారు. కార్యక్రమంలో ప్రభుత్వ వైద్యాధికారి వంశీకృష్ణ, సిబ్బందితో పాటు ఆర్‌ఎంపీ వైద్యులు విఠల్ వైద్య, సూర్యకుమార్ పాల్గొన్నారు.

ఇచ్చోడ, ఆగస్టు 17 : నర్సాపూర్ గ్రామంలో డాక్టర్ హిమబిందు ఆధ్వర్యంలో నిరసనగా ర్యాలీ తీశారు. కార్యక్రమంలో ఫార్మాసిస్ట్ జయప్రియ, స్టాఫ్ నర్సులు తనుక, ఏఎన్‌ఎం మంజుల, ఎస్‌హెచ్ కృష్ణ, రేణుక పాల్గొన్నారు.

భైంసాటౌన్, ఆగస్టు 17 : కోల్‌కతాలో విద్యార్థినిపై హత్యాచారం చేసిన నిందితులను గుర్తించడంలో అక్కడి ప్రభుత్వం విఫలం కావడంతో నిరసన తెలియజేస్తూ శనివారం భైంసా అత్యవసర సేవలను మాత్రమే అందిస్తూ ఓపీ సేవలను బంద్ చేశారు. భైంసా డాక్టర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో, ఇండియన్ మెడికల్ అసోసియేషన్ పిలుపు మేరకు పట్టణంలోని శివాజీ చౌక్ నుంచి ఏఎస్‌పీ ఆఫీస్ వరకు విగ్రహం ముందు కొవ్వొత్తులు వెలిగించి నివాళులర్పించారు. అక్కడి నుంచి ర్యాలీగా ఏఎస్పీ ఆఫీసుకు వెళ్లి ఏఎస్‌పీ అవినాశ్, ఆర్‌డీవో ఆఫీస్‌కు వెళ్లి ఆర్డీవో కోమల్‌రెడ్డికి వినతి పత్రం అందజేశారు. సీనియర్ వైద్యులు దామోదర్‌రెడ్డి, సూపరింటెండెంట్ కాశీనాథ్, గురుకృప ఒకేషనల్ కాలేజీ విద్యార్థులు, పట్టణ ప్రభుత్వ, ప్రైవేట్ వైద్యులు పాల్గొన్నారు.



నిర్మల్ చైన్‌గేట్: మాతా శిశు ఆరోగ్య కేంద్రంలో

కుంటాల, ఆగస్టు, 17 : డాక్టర్లు, ఆర్‌ఎంపీలకు రక్షణ కల్పించడానికి ప్రభుత్వాలు ప్రత్యేక చట్టాన్ని రూపకల్పన చేయాలని ఆర్‌ఎంపీల మండల సంఘం అధ్యక్షుడు ఆర్ల నవీన్ అన్నారు. కోల్‌కత్తాలో వైద్య విద్యార్థినిపై హత్యాచారం ఘటనను ఖండిస్తూ ఓపీ సేవలను నిలిపివేసి ఆర్‌ఎంపీలు నిరసన వ్యక్తం చేశారు. నిందితులను వెంటనే పట్టుకొని కఠిన శిక్ష వేయాలని ఇలాంటివి పునరావృతం కాకుండా చూడాలని వారు డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఉపాధ్యక్షుడు సిందే సురేశ్, సట్ల శ్రీనివాస్, రమేశ్, వెంకట్రావు, మారుతి, రమణ పాల్గొన్నారు.

తాంసి, ఆగస్టు 17: తాంసి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్య సిబ్బంది నిరసన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో మండల వైద్యాధికారిని శ్రావ్యవాణి, సిబ్బంది పాల్గొన్నారు.

### నల్ల బ్యాడ్జిలతో వైద్యుల నిరసన

బోథ్, ఆగస్టు 17: కోల్‌కతాలో జరిగిన వైద్య విద్యార్థినిపై జరిగిన హత్యాచారానికి నిరసనగా శనివారం వైద్యులు నల్ల బ్యాడ్జిలతో నిరసన తెలిపారు.. కార్యక్రమంలో డాక్టర్ సంధ్యారాణి ప్రసాద్, డాక్టర్ శైలజ ఇందూరి, డాక్టర్ విజేశ్ రాథోడ్, గ్రామీణ వైద్యుల సంఘం అధ్యక్షుడు విశ్వనాథ్, అశోక్, సదాశివ్, నాగభూషణం స్కూల్ ప్రిన్సిపాల్ కిశోర్ పాల్గొన్నారు.

ఇంద్రవెల్లి, ఆగస్టు17: మండలంలోని ఆర్‌ఎంపీల ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం ఎదుట నిరసన చేపట్టారు. ముందుగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం హత్యకు గురైన వైద్య విద్యార్థిని చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. నిందితులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఆర్‌ఎంపీ వైద్యులు రన్‌వీర్, భరత్, బాబాసాహెబ్, బాలాజీ, సుదర్శన్, రాకేశ్ పాల్గొన్నారు.

ఉట్నూర్, ఆగస్టు 17: కోల్‌కతాలో వైద్య కళాశాల విద్యార్థినిపై హత్యాచారం చేసిన నిందితులను శిక్షించాలని బీఆర్‌ఎస్వీ జిల్లా అధ్యక్షుడు ధరణి రాజేశ్ డిమాండ్ చేశారు. శనివారం మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయులు, విద్యార్థులతో కలిసి డాక్టర్ మృతికి సంతాపం తెలిపారు. రెండు నిమిషాలు మౌనం పాటించారు. కార్యక్రమంలో సాడిగె రాజ్‌కుమార్, భూమన్న, ముజీబ్, గిరి విద్యార్థులు పాల్గొన్నారు.

కడెం, ఆగస్టు 17: కడెంలోని ప్రభుత్వ దవాఖానలో వైద్య సిబ్బది నల్లబ్యాడ్జిలు ధరించి నిరసన తెలిపారు.

నిర్మల్ చైన్‌గేట్, ఆగస్టు,17: కోల్‌కతాలో వైద్య విద్యార్థినిపై హత్యను నిరసిస్తూ శనివారం నిర్మల్ మాతా శిశు ఆరోగ్య కేంద్రంలో వైద్యులు నిరసన వ్యక్తం చేశారు. నిందితులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో వైద్యులు కీర్తి, సాయిప్రసాద్, క్రిష్, నర్సింగ్ సూపరింటెండెంట్ ధనలక్ష్మి, నర్సింగ్ ఆఫీసర్స్ రాంబాయమ్మ, చంద్రకళ, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

ఖానాపూర్, ఆగస్టు 17: ఖానాపూర్ తెలంగాణ చౌరస్తా వద్ద వైద్యులు కొవ్వొత్తులతో ర్యాలీ తీశారు. కార్యక్రమంలో డాక్టర్ అసోసియేషన్ కార్యదర్శి కిరణ్ కుమార్, పలు దవాఖానల వైద్యులు, సిబ్బంది, వ్యాపారస్తులు పాల్గొన్నారు.

### అర్హులందరికీ రుణమాఫీ చేయాలి

ఖానాపూర్, ఆగస్టు 17: అర్హులైన రైతులందరిరీ రూ. 2 లక్షలు పంట రుణమాఫీ చేయాలని రైతు బంధు కమిటీ జిల్లా మాజీ డైరెక్టర్ కొక్కుల ప్రదీప్ డిమాండ్ చేశారు. శనివారం పట్టణంలో పంట రుణమాఫీని ఉద్దేశించి విలేకరులతో మాట్లాడారు. సీఎం రేవంత్‌రెడ్డి మూడు విడుతల్లో పంట రుణమాఫీ చేయడంలో రైతులకు తీవ్ర అన్యాయం చేస్తున్నారని మండిపడ్డారు. అమాయక రైతులను బ్యాంకు, కార్యాలయ చుట్టూ ప్రదక్షిణలు చేసేలా రుణమాఫీ చేయడాన్ని విమర్శించారు. మూడో విడుత జాబితాలో అర్హులైన రైతుల పేర్లు లేకపోవడం ఏమిటని ప్రశ్నించారు. సర్కారు రుణమాఫీ పేరుతో కాలయాపన చేయడాన్ని రైతులు సహించే విధంగా లేరని, రానున్న రోజుల్లో ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెబుతారని హెచ్చరించారు. ఇప్పటికైన అధికారులు క్షేత్ర స్థాయిలో సర్వే నిర్వహించి అర్హులందరికీ రుణమాఫీ చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో బీఆర్‌ఎస్ అధ్వర్యంలో రైతులతో కలిసి అందోళనలు తీవ్రం చేస్తామని హెచ్చరించారు.

### వాసవిలో గ్రీన్ కలర్ డే దినోత్సవం



గ్రీన్ కలర్ డేలో పాల్గొన్న విద్యార్థులు

నిర్మల్ అర్బన్, ఆగస్టు 17: నిర్మల్‌లోని వాసవి వరల్డ్ పాఠశాలలో శనివారం గ్రీన్ కలర్ డేను ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు గ్రీన్ కలర్ రంగు దుస్తులతో ఆటాపాటలతో అందరికి ఆకట్టుకున్నారు. ఉపాధ్యాయులు గ్రీన్ కలర్ విశిష్టతను వివరించారు. కార్యక్రమంలో పాఠశాల సెక్రటరీ జగదీశ్ రెడ్డి, ప్రిన్సిపాల్ శైలా జాయ్‌సన్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

### పురుగుల మందు తాగి వ్యక్తి ఆత్మహత్య

తలమడుగు, ఆగస్టు 17: పురుగుల మందు తాగి వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న ఘటన మండలంలోని లింగి గ్రామంలో చోటు చేసుకుంది. పోలీసుల వివరాల ప్రకారం.. లింగా గ్రామనికి రాగి దినేశ్(31)కు రాగి రేణుకతో ఏడు సంవత్సరాల క్రితం పెండ్లి అయింది. పిల్లలు పుట్టడం లేదని మనస్తాపానికి దినేశ్ మద్యానికి బానిసయ్యాడు. ఈ నెల 3వ తేదీన ఇంట్లో పురుగుల మందు తాగాడు. గమనించిన కుటుంబీకులు హుటాహుటిన అంబులెన్స్‌లో జిల్లా కేంద్రంలోని రిమ్స్‌కు తరలించారు. చికిత్స పొందుతూ శనివారం మృతి చెందాడు. భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

### యాంటీర్యాగింగ్ అవగాహన కార్యక్రమంలో ఆర్జీయూకేటీ, విద్యార్థులు,వీసీ

బాసర, ఆగస్టు 17 : తెలంగాణ రాష్ట్ర ఉన్నత విద్యా మండలి ఆధ్వర్యంలో హైదరాబాద్ నిర్వహించిన డ్రగ్స్ దుర్వినియోగం, యాంటీ ర్యాగింగ్ అవగాహన కార్యక్రమంలో బాసర ఆర్జీయూకేటీలో విద్యార్థులు, వీసీ వెంకటరమణ పాల్గొన్నారు. కార్యక్రమంలో డీజీపీ జితేందర్, ఉన్నత విద్యాశాఖ ప్రిన్సిపాల్ సెక్రటరీ బుర్ర వెంకటేశం, సందీప్ శాండిల్య, దేవసేన ఐఏఎస్‌లు పాల్గొన్నారు. కార్యక్రమంలో వీసీ ప్రసంగించారు. సందర్భంగా ట్రిపుల్‌ఐటీ విద్యార్థులు 6నిమిషాల విడిది గల షార్ట్ ఫిలిమ్‌ను ప్రదర్శించారు.

### విద్యుత్ శాఖ డీఈని కలిసిన గ్రామస్తులు

తాంసి, ఆగస్టు 17: జామిడి గ్రామస్తులు విద్యుత్ శాఖ డీఈ హరికృష్ణను కలిశారు. తాంసి సబ్ స్టేషన్ పరిధిలో నెలకొన్న అప్రకటిత విద్యుత్ కోతల సమస్యలు వివరించగా స్పందించిన డీఈ విద్యుత్ శాఖ లైన్‌మెన్లతో మాట్లాడి వివరణ తీసుకున్నారు. వెంటనే సమస్యను పరిష్కరించాలని, 11 కేవీ కప్పర్ల ఫీడర్ మెంటేనెన్స్ చేపట్టాలని ఆదేశాలు జారీ చేశారు.

# పోడు భూముల సమస్యలు పరిష్కరించాలి

ఎదులాపురం/నిర్మల్ చైన్‌గేట్/ఉట్నూర్ ఆగస్టు,17: పోడు భూముల సమస్యలు పరిష్కరించాలని అధికారులను అటవీ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ, పంచాయతీ రాజ్ శాఖ మంత్రి సీతక్క ఆదేశించారు. అరణ్య భవన్, హైదరాబాద్ నుంచి అన్ని జిల్లాల కలెక్టర్లతో శనివారం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ పోడు భూముల సమస్యల పరిష్కారానికి ప్రత్యేక ప్రణాళిక రూపొందించుకొని పరిష్కరించాలన్నారు. అనర్హులు అటవీ భూములను ఆక్రమించుకోకుండా చర్యలు చేపట్టాలన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న జిల్లా పాలనాధికారి రాజర్షి షా, అదనపు కలెక్టర్ శ్యామలాదేవి, బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్, డీఎఫ్‌వో ప్రశాంత్ బాజీరావ్ పాటిల్ పాల్గొన్నారు. నిర్మల్ కలెక్టరేట్ నుంచి వీడియో కాన్ఫరెన్స్‌లో కలెక్టర్ అభిలాష అభినవ్, అదనపు కలెక్టర్ కిశోర్‌కుమార్, డీటీడీవో అంబాజీ, డీపీవో శ్రీనివాస్, అటవీ శాఖ సూపరింటెండెంట్ అరుణ్‌కుమార్ పాల్గొన్నారు.

### పోడు రైతులకు పట్టాలివ్వాలి

ఖానాపూర్ నియోజకవర్గంలో అటవీ భూముల్లో సాగుచేస్తున్న గిరిజన, గిరిజనేతరులకు పోడు పట్టాలివ్వాలని ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ అన్నారు. శనివారం మంత్రులు నిర్వహించిన వీడియోకాన్ఫరెన్స్‌లో కలెక్టర్‌తో పాటు ఎమ్మెల్యే పాల్గొన్నారు. కవ్వాల్ టైగర్‌జోన్ పరిధిలో భారీ వాహనాలను అనుమతించాలన్నారు. మిద్దె చింత, ధర్మాజీ పేట్, రాగి దుబ్బ గ్రామాల్లో విద్యుత్ సౌకర్యం కల్పించాలన్నారు. గిరివికాసం పథకాన్ని అమలు చేయాలని తెలిపారు.

### ఓటర్ల సర్వే పకడ్బందీగా నిర్వహించాలి

నిర్మల్ చైన్‌గేట్, ఆగస్టు,17: ఓటర్ల సర్వే పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అన్నారు. ఇంటింటి సర్వే ఓటర్ల వివరాల నమోదు, బీఎల్వోల శిక్షణలు, తదితర అంశాలపై శనివారం రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి సుదర్శన్‌రెడ్డి జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్సు నిర్వహించారు. ఈ నెల 20 నుంచి ఓటర్ల వివరాల నమోదుకు అన్ని రకాల ఏర్పాట్లు పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్, ఆర్డీవోలు, అధికారులు పాల్గొన్నారు.

సప్తగిరి 70 ఎ/సి - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్ 11.00,2.00,6.00,9.00
MYTHRI THEATRES విమల్ 70 ఎ/సి - బాలానగర్ 6.15PM (Fully Renovatedతో ప్రారంభ చిత్రం)
భ్రమరాంబ 70 - కూకట్‌పల్లి 2.45,9.45 మహాలక్ష్మి కాంప్లెక్స్ - కొత్తపేట్ 11.15,2.30,6.15,9.45

PVR ఆర్.కె ఎ/సి - బంజారాహిల్స్
PVR సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట 4.40PM
PVR ఇన్‌ఆర్బిట్‌మాల్ - మాదాపూర్ 1.20PM
PVR నెక్సస్ మాల్ - కూకట్‌పల్లి 10.30PM
PVR గలేరియా - పంజాగుట్ట 1.20PM
PVR పివిఆర్ - ఎర్రమంజిల్ 1.00PM
PVR పివిఆర్ - మూసారంబాగ్ 1.00PM
PVR ప్రెస్టన్ ప్రైమ్ - గచ్చిబౌలి 4.30PM
PVR ఐకాన్ - హైటెక్ సిటీ 1.20PM
PVR ATRIUM మాల్ - గచ్చిబౌలి 1.20PM
PVR PRISM మాల్ - గచ్చిబౌలి 4.00PM
PVR ఎస్2 సినిమాస్ ఎ/సి - మల్లాపూర్
INOX ఐనాక్స్ - బంజారాహిల్స్ 14.15PM
INOX GSM - మదీనాగూడ 1.40PM
INOX ఎం.పి.మాల్ - కాచిగూడ 1.40PM
INOX సత్యనెక్లిస్ మాల్ - కవాడిగూడ 1.35PM
INOX అశోక - వై.జంక్షన్ 4.15PM
INOX Prism - గచ్చిబౌలి 4.00PM
AMR ఎఎంఆర్ - మౌలాలి 2.15PM
MOVIETIME ప్లాటినమ్ - అమీర్‌పేట్ 1.30PM
MOVIETIME స్కైమాల్ - సనత్‌నగర్ 7.30PM
MOVIETIME ప్లాటినమ్ - గచ్చిబౌలి 8.15PM
Cinépolis లులు మాల్ - కూకట్‌పల్లి 4.50PM
Cinépolis CCPL - మల్కాజ్‌గిరి 4.40PM
Cinépolis DLS - ఉప్పల్ 1.55,11.00PM
Cinépolis మంత్రామాల్ - అత్తాపూర్ 1.45PM
Cinépolis సుధ ఎ/సి - శాలిబండ
మిరాజ్ - దిల్‌సుఖ్‌నగర్ 4.20PM
మిరాజ్ - ఐడిపిఎల్ 4.30PM
మిరాజ్ - చందానగర్ 4.20PM
రాఘవేంద్ర ఎ/సి - మల్కాజ్‌గిరి
లక్ష్మీనరసింహా - మియాపూర్
ASIAN సినీ స్క్వేర్ - ఉప్పల్ 1.20PM
TIVOLI సికింద్రాబాద్ 10.45,4.50PM
ఎఎఎ - అమీర్‌పేట్ 1.20PM
అపర్ణ సినిమాస్ - నల్లగండ్ల 1.50,4.40PM
AMB ఎఎంబి - గచ్చిబౌలి 4.20PM
ASIAN సినీప్లానెట్ ఎ/సి - కొంపల్లి
ASIAN ఎంక్యూబ్ ఎ/సి - అత్తాపూర్
ASIAN సినీమార్ట్ - ఆర్.సి.పురం 1.20PM
ASIAN శివగంగ ఎ/సి - దిల్‌సుఖ్‌నగర్
ASIAN ఏషియన్‌రాధిక ఎ/సి - కాప్రా
లక్ష్మీకళ - మూసాపేట్ 11.10AM
PRASADS ఎన్.టి.ఆర్.గార్డెన్స్ 2.30,5.40PM
జెపి - చందానగర్ 4.35PM
విజయలక్ష్మి ఎ/సి - ఎల్‌బినగర్
ఎం.జె.ఆర్ - నారపల్లి 10.30PM
ASIAN షా కాంప్లెక్స్ ఎ/సి - చింతల్
GPR జిపిఆర్ - కూకట్‌పల్లి 10.00,4.15PM

కెపియస్ 70 ఎంఎం ఎ/సి - ఖమ్మం, జిహెచ్ఆర్ 70 ఎంఎం ఎ/సి - కోదాడ
MYTHRI MOVIE DISTRIBUTORS LLP